# మేకల పెంపకం

## నమూనా ప్రాజెక్ట్



శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం

తిరుపతి

# మేకల పెంపకం
# నమూనా ప్రాజెక్ట్


## సంకలనం

నిరంతర పశువైద్య విద్య మరియు
సమాచార కేంద్రం


**శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం**

**తిరుపతి**

# తొలిపలుకు



రైతాంగం పశువుల పెంపకంలో పరిశోధనల సారాన్ని ఆకళింపు చేసుకుని తదనుగుణంగా అవసరానికి తగ్గట్లుగా మార్పులు చేర్పులు ఆచరిస్తే పశుపోషణ లాభసాటియైన వృత్తి అవుతుంది. రైతు స్వీయ అనుభవానికి నూతన సాంకేతిక పరిజ్ఞానం తోడైతే రైతు నికరాదాయం పెరిగే అవకాశం ఉంది.

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు వాస్తవిక దృష్టితో విశ్లేషించుకుంటూ, పరిష్కారాలను అన్వేషించి, ఫలితాలను రైతులకు అందించడమే ప్రధాన ధ్యేయంగా శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం కృషి చేస్తున్నది. ఈ పుస్తకములో పొందుపరచిన నూతన శాస్త్రీయ పద్ధతులను, కాలానుగుణ యాజమాన్య పద్ధతులను రైతులు ఆచరించి, తద్వారా పశువులు, జీవాలు, సీమపందులు, కోళ్ళు మరియు చేపల పెంపకాన్ని లాభసాటిగా తీర్చిదిద్దుకోగలరని ఆశిస్తున్నాను.

పశుపోషణ మరియు అనుబంధ రంగాలు లాభ సాటిగా ఉండాలంటే పశు ఆరోగ్య పరిరక్షణ, యాజమాన్య పద్ధతులపై విషయ పరిజ్ఞానం మరియు శాస్త్రీయ విజ్ఞానం అత్యంత కీలకమైనది. దీనిని సరియైన పద్ధతిలో సరళమైన భాషలో రైతులకు చేరువ చేసే ప్రయత్నమే ఈ పుస్తకం. పశుపోషకులందరికీ ఈ శాస్త్రీయ పరిజ్ఞానం ఉపయోగపడి, వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని ఆశిస్తూ...

మీ

(డా॥ వి. పద్మనాభ రెడ్డి)

ఉపకులపతి

# మేకల పెంపకం
## (జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంక్ వారి నియమావళి)

**మేకల పెంపకం ఎందుకు చేపట్టాలి?**

బహుళ ప్రయోజనాలున్న జంతువు మేక. దేశంలోని భూమిలేని, చిన్న, సన్నకారు రైతుల ఆర్థిక స్థితి మరియు పౌష్టికాహారం అందుబాటులో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నది.

గ్రామీణ ప్రాంతాలలో అనేక మంది మేకల పెంపకం చేపట్టియున్నారు. పంటలు పండని, తక్కువ భూసారం గల నేలల్లో లభ్యమయ్యే పొదలు,చెట్లపై ఆధారపడి మేకలు బ్రతకగలవు. భారతదేశంలో వ్యవసాయం పై ఆధారపడిన గ్రామీణ ప్రజల జీవనానికి మేకల పెంపకం వల్ల అదనపు ఆదాయం కల్గుతుంది మరియు క్షామ పరిస్థితులలో ఆదుకుంటాయి. మేకలను సాంప్రదాయ ఉత్సవాలలో ఉపయోగిస్తారు. అలాగే మన సమాజంలో మతపరమైన కార్యక్రమంలు మరియు తంతులలో మేకలకు ప్రాముఖ్యత ఉంది.

**మేకల పెంపకం వలన ఉపయోగాలు**

1) మేకల పెంపకం చేపట్టడానికి కావలసిన పెట్టుబడి తక్కువ
2) చిన్న శరీర పరిమాణం మరియు సాధు స్వభావం వల్ల గృహ అవసరాలు తక్కువ మరియు యాజమాన్యం సులువు.
3) మేకలు స్నేహ పూర్వంగా ఉండి జనజీవనంలో కలసిపోతాయి.
4) మేకలు త్వరితగతిన పిల్లలను పెడుతుంది. 10-12 నెలల వయస్సులోనే సంతానోత్పత్తికి పనికి వచ్చి తక్కువ గర్భకాలం ఉండే జంతువు. 16 - 17 నెలల వయస్సులోనే పాలు ఇవ్వడం ప్రారంభిస్తుంది. కవలలు సాధారణంగా పుడతాయి. మూడు లేదా నాలుగు పిల్లలు పుట్టడం అరుదు.
5) కరువు పీడిత ప్రాంతాలలో మిగతా పశువులతో పోలిస్తే మేకల పెంపకం వల్ల అభద్రత చాలా తక్కువ.
6) ఇతర పశువుల వలే కాకుండా వ్యాపార సరళిలో చేపట్టిన మేకల పెంపకంలో మగ మరియు ఆడ మేకలకు సమానమైన విలువ కలదు.
7) మేకలు మిశ్రమ వ్యవసాయ పద్ధతిలో చక్కగా ఇమిడిపోతాయి. మానవునికి ఉపయోగపడని కలుపు, మొక్కలు, పంట అవశేషాలు, వ్యవసాయ ఉప ఉత్పత్తులు మొ॥ చక్కగా తింటాయి.
8) సరైన నిర్వాహణ, యాజమాన్యం ద్వారా మేకలు పచ్చిక బయళ్ళను మెరుగుపరచడానికి ఉపయోగపడతాయి. ఇటువంటి జీవ నియంత్రణ వల్ల పర్యావరణాన్ని కాపాడవచ్చు.

9) దేశంలో మేకల వధ మరియు మాంస వినియోగం పై ఏ విధమైన మత నిషేదం లేదు.

10) తక్కువ వాతావరణ సమస్యలతోనే మేకల వధ, మాంసం సంగ్రహం మరియు వ్యర్థ పదార్థాలను పారవేయడం చెయ్యవచ్చు.

11) వేసవి కాలంలో తక్కువ శక్తి మరియు క్రొవ్వు (కొలెస్టెరాల్) గల మాంసం ఇష్టపడేవారికి మేక మాంసం సరిగ్గా సరిపోతుంది. కొన్ని సందర్భాలలో గొర్రె మాంసం కంటే మేక మాంసం ఇష్టపడతారు. ఎందుకంటే మేక మాంసం చక్కగా నమలవచ్చు.

12) చిన్న చిన్న క్రొవ్వు అణువులు కల్గి సహజంగా Homigenise అయ్యే లక్షణాలు గల మేకపాలు ఆవు పాలకంటే సులభంగా జీర్ణమవుతుంది. మేక పాల వినియోగం వల్ల ఆకలి మరియు జీర్ణ శక్తి మెరుగు పడతాయని ప్రతీతి. శిలీంద్రములు మరియు బ్యాక్టీరియాలకు (సూక్షజీవులు) వ్యాధి నిరోధక శక్తి కల్గి యుండి ఏ విధమైన అలర్జీ లేనివి మేకపాలు.

13) వర్షాభావ ప్రాంతాలలో విస్తృత పద్ధతిలో పెరిగే మేకలు, గొర్రెలకంటే 2.5 రెట్లు అధిక ఆదాయం ఇస్తాయి.

14) కుటుంబ సభ్యుల శ్రమని సమర్థవంతంగా వినియోగించడంతో పాటు గ్రామీణ నిరుపేదలకు మేకల పెంపకం ఉపాధి కల్పిస్తాయి. మేక మాంసం పాల ఉత్పత్తులు, చర్మం మరియు వెంట్రుకలకు అదనపు విలువ జోడించి కుటీర పరిశ్రమగా అభివృద్ధి చేయవచ్చు.

15) మేకను నడిచే పాల శీతలీకరణ యంత్రంగా పిలుస్తారు. ఎందుకంటే రోజులో ఎన్నిసార్లయినా పాలు పిండవచ్చు.

**2. మేకల పెంపకం అభివృద్ధికి అవకాశాలు పరియు జాతీయ ప్రాముఖ్యత**

ప్రపంచంలోనే మేకల సంఖ్యలో భారతదేశం మొదటి స్థానంలో ఉంది. సాలీన జంతువుల వధ రేటును గమనించినట్లయితే మేకలలో 39.7%, గొర్రెలలో 31.8%, గేదెలలో 11% గా ఉంది.

సమాజంలోని ఆర్థికంగా బలహీన వర్గాల వారి జీవనోపాధికి మేకలు ఎంతో మేలు చేస్తున్నాయి. పశువులను పెంచే అందరిలో మేకల పెంపకందార్లు నిరుపేదలు. వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థలో మేకల ప్రాముఖ్యతని గుర్తించి భారత ప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. ఈ దిశలో కేంద్రీయ మేకల పరిశోధనా స్థానంను ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని మథుర జిల్లాలో మక్దూమ్ అనే గ్రామంలో కేంద్ర ప్రభుత్వం స్థాపించినది. అలాగే సాంద్ర మేకల అభివృద్ధి కేంద్రాలను దేశంలోని వివిధ ప్రాంతాలలో స్థాపించారు.

## 3. మేకల పెంపకంనకు బ్యాంకులు / నాబార్డ్ వారి ఆర్థిక సహాయం

వ్యవసాయ ఋణ విధానం, ప్రణాళిక మరియు అమలు విషయంలో జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి కోసం పెట్టుబడి మరియు ఉత్పత్తి ఋణాలు అందించే వివిధ సంస్థలకు నాబార్డ్ రీఫైనాన్స్ చేస్తోంది. ప్రధాన కేంద్రంలోని వ్యవస్థీకృత సాంకేతిక సేవల విభాగం మరియు ప్రాంతీయ కార్యాలయాలలోని సాంకేతిక విభాగం ద్వారా అభివృద్ధికి తోడ్పడుతోంది. క్రొత్తగా మేకల ఫారంను ప్రారంభించుటకు రిఫైనాన్స్ ద్వారా బ్యాంకుల నుండి ఋణం పొందే సౌకర్యం కలదు. రైతులు ఋణాలు పొందుటకు దగ్గరలోని వాణిజ్య లేదా సహకార లేదా ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులలో లభ్యమయ్యే నిర్ణిత ధరఖాస్తులో సమర్పించాలి. బ్యాంకుకు సంబంధించిన సాంకేతిక అధికారి లేదా మేనేజర్ ఆసక్తికల రైతులకు ప్రాజెక్టు రిపోర్ట్ తయారు చేయడంలో సహాయ సహకారాలు అందిస్తారు.

వాణిజ్యపరంగా పెద్దస్థాయిలో మేకల ఫారం ప్రారంభించువారు వివరణాత్మక నివేదికను సమర్పించవలసి ఉంటుంది. భూమి అభివృద్ధి, షెడ్ల నిర్మాణం, పరికరముల కొనుగోలు, మేకల కొనుగోలు, మేకల నుండి ఆదాయం వచ్చే వరకు మేత ఇతర ఖర్చులు మొ॥ వాటికి ఋణం లభిస్తుంది. కాని భూమి కొనుగోలుకు ఋణం లభించదు. అయితే మేకల పెంపకంనకు భూమిని కొన్నట్లయితే, దానిని వారి వాటాధనంగా పరిగణిస్తారు.

**పథక సూత్రీకరణ :**

స్థానిక పశుసంవర్ధకశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం / యునియన్ / సమాఖ్యలలోని సాంకేతిక వ్యక్తులు, వాణిజ్యపరంగా చేపట్టిన రైతులను సంప్రదించి పథకాన్ని తయారు చేసుకోవచ్చు, అవకాశం ఉంటే, దగ్గరలో ఉన్న అభ్యుదయ రైతుల మేకల ఫారాలు, ప్రభుత్వ / సైనిక / పశువైద్య విశ్వవిద్యాలయం ఫారాలు సందర్శించి అక్కడి వారితో లాభ నష్టాల గురించి చర్చించడం మంచిది. క్షేత్రస్థాయిలో మేకల పెంపకం పై శిక్షణ మరియు అనుభవం ఉంటే చాలా మంచిది. పశువైద్య చికిత్స కేంద్రము మరియు మేకల అభివృద్ధి కేంద్రంనకు దగ్గరగా ఉండే విధంగా చూసుకోవాలి.

స్కీము తయారు చేసేటప్పుడు భూవివరములు, పశువుల సంతలు, నీరు, మేత, గడ్డి, పశువైద్య సహాయం, పునరుత్పత్తి అవకాశాలు, మార్కెటింగ్ సౌకర్యాలు, శిక్షణా సౌకర్యాలు, రైతుల అనుభవం మరియు రాష్ట్ర ప్రభుత్వం నుండి అందే సహాయం మొ॥ వివరములు పొందుపరచాలి. అలాగే పథక రూపకల్పనలో కొనబోయే జాతి మరియు సంఖ్యా వివరములు, వాటి ఉత్పాదక శక్తి, ఖరీదు మరియు కావలసిన ముడి వస్తువులు, ఉత్పత్తి ఖర్చు వివరములు వివరణాత్మకంగా పొందుపరచాలి.

ఈ వివరాల ఆధారంగా మొత్తం ప్రాజెక్ట్ ఖరీదు, లబ్ధిదారుని వాటా, బ్యాంకు నుండి పొందగోరే ఋణం, వార్షిక వ్యయ అంచనా, ఆదాయం, లాభనష్టాల పట్టిక, ఋణం తిరిగి చెల్లించేకాల వ్యవధి వివరములు మొ॥ వాటిని లెక్కించి, ప్రాజెక్ట్ రిపోర్ట్‌లో పొందుపరచాలి.

**మంచి పథకానికి కావలసినవి.**

నిర్ణీత నమూనాలో తయారు చేసిన ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను దగ్గరలోని బ్యాంకునకు సమర్పించాలి. బ్యాంకు అధికారులు సంబంధిత ధరఖాస్తును పూరించడంలో సహాయ పడుదురు. తరువాత ప్రాజెక్ట్ యొక్క సాంకేతిక సాధ్యాసాధ్యాలు మరియు ఆర్థిక మనుగడ వంటి అంశాలను క్షుణంగా పరిశీలిస్తారు.

**సాంకేతిక సాధ్యాసాధ్యాలు :** ఈ క్రింది అంశాలను పరిగణిస్తారు.

1) స్థాపించబోయే మేకల ఫారంనకు పశువైద్య శాల, మేకల అభివృద్ధి కేంద్రం, మార్కెటింగ్ వ్యవస్థ, బ్యాంకు ఎంత సమీపంలో ఉన్నాయి.
2) సమీప సంతలలో నాణ్యమైన మేకల లభ్యత
3) రైతు శిక్షణా సౌకర్యాలు
4) మంచి పచ్చిక బయళ్ళ లభ్యత
5) పశువైద్య సహాయం, మేకల అభివృద్ధి కేంద్రం మరియు మార్కెట్ సౌకర్యాల లభ్యత.

**ఆర్థిక మనుగడ :** ఈ క్రింది అంశాలు పరిగణిస్తారు.

1) ప్రాజెక్ట్ యూనిట్ ధర
2) దాణా, మేత, పశువైద్యం, బీమా మొ॥. వాటి ఖర్చు
3) మేకల మరియు ఎరువుల నుండి మరియు పొలాల్లో రాత్రి వేళలలో మందని నిలిపితే వచ్చే ఆదాయం మొ॥ వివరములు
4) ప్రాజెక్ట్ విలువను అంచనా వేయడంలో సగటు యూనిట్ ధరను పరిగణలోకి తీసుకొంటారు.
5) ఆదాయవ్యయాల వివరములు మరియు వార్షిక రాబడి.
6) నగదు ప్రవాహ విశ్లేషణ.
7) అసలు మరియు వడ్డీ తిరిగి చెల్లించే వాయిదాల ప్రణాళిక.

అలాగే ఋణం కొరకు ధరఖాస్తు, భద్రత మరియు లబ్ధిదారుని వాటా ధనం మొ॥ అంశాలు పరిశీలిస్తారు. సాంకేతిక మరియు ఆర్థిక సాధ్యాసాధ్యాలపై అవగాహన కోసం క్షేత్రస్థాయి అధ్యయనం చేస్తారు.

**బ్యాంకు ఋణ మంజూరు మరియు పంపిణి**

పై అంశాలను క్షుణంగా పరిశీలించిన పిమ్మట బ్యాంకు ఋణాన్ని మంజూరు చేస్తుంది. ఋణాన్ని దశల వారిగా  పంపిణి చేస్తారు. అంటే షెడ్ల నిర్మాణం, పరికరములు మరియు మేకల కొనుగోలు మొ॥ దశల తరువాత విడతల వారిగా విడుదల చేస్తారు. నిధుల వినియోగం పై నిరంతర తనిఖీ ఉంటుంది.

**సాధారణ ఋణ నిబంధనలు**

**యూనిట్ ధర :-** నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయం వారు రాష్ట్ర స్థాయి యూనిట్ ధర నిర్ణయించే కమిటీని ప్రాంతీయ కార్యాలయ అధికారి ఛైర్మన్‌గా ఉండే విధంగా ఏర్పాటు చేస్తారు. ఇందులో అభివృద్ధి సంస్థలు, వాణిజ్య బ్యాంకులు, సహకార బ్యాంకుల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. వీరు ప్రతి ఆరు నెలలకొకసారి యూనిట్ ధరను సమీక్షించి నిర్ణయించి వివిధ బ్యాంకులకు పంపిస్తారు.

**లబ్దిదారుని వాటా (మార్జిన్ మని) :-**

లబ్దిదారులను నాబార్డు వారు మూడు వర్గాలుగా విభజించారు. సబ్సిడీ లేని సందర్భంలో ఈ క్రింద పేర్కొన్న విధంగా లబ్దిదారుని వాటాను వసూలు చేస్తారు.

| **వ.నెం** | **వర్గం** | **లబ్దిదారుని వాటా** |
|---|---|---|
| 1 | చిన్నకారు రైతులు | 5% |
| 2 | మధ్యస్థ రైతులు | 10% |
| 3 | పెద్ద రైతులు | 15% |

**లబ్దిదారునికి వర్తించే వడ్డీరేటు**

భారత రిజర్వు బ్యాంకు మార్గదర్శకాలకు లోబడి వివిధ బ్యాంకులు వడ్డీరేటును నిర్ణయించుకునే వెసులు బాటు కలదు. ఇక్కడ పొందుపరచబడిన నమూనా ప్రాజెక్ట్ రిపోర్ట్‌లో 12% వడ్డీగా తీసుకొని లెక్కలు వేయడం జరిగింది.

**భద్రత**

నాబార్డు / భారత రిజర్వ్ బ్యాంకు వారి మార్గ దర్శకాలకు అనుగుణంగా ఉంటుంది.

**ఋణం తిరిగి చెల్లించు కాలం**

ఋణం తిరిగి చెల్లించే వ్యవధి స్థూల మిగులు ఉత్పత్తిపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా 5 నుండి 6 సంవత్సరాల కాల వ్యవధిలో అర్ధసంవత్సర / సంవత్సర కాలం వాయిదాలలో చెల్లించే పద్దతి ఉంటుంది. అవసరమైన సందర్భాలలో ఒక సంవత్సరం అదనంగా ఇస్తారు.

**బీమా :**

మేకలను సాలీనా లేదా గాని, దీర్ఘకాలిక మాస్టర్ బీమా గాని చేయించాలి. సమగ్ర గ్రామీణాభివృద్ధి పథక లబ్దిదారులు కానట్లయితే ప్రస్తుత రేట్ల ప్రకారం 4 శాతం సంవత్సర ప్రీమియం చెల్లించాలి.

# మేకల పెంపకము ఆదాయ వ్యయాలు

| | | | |
|---|---|---|---|
| 1. | యూనిట్ పరిమాణం | : | 50 మేకలు + 2 మేక పోతులు |
| 2. | రాష్ట్రం | : | ఆంధ్రప్రదేశ్ |
| 3. | యూనిట్ ఖరీదు ( రూ॥ ) | : | 1,48,764 |
| 4. | బ్యాంకు లోను ( రూ॥ ) | : | 1,26,449 |
| 5. | మార్జిన్ సొమ్ము ( రూ॥ ) | : | 22,315 |
| 6. | అప్పు తిరిగి చెల్లించుకాలము | : | 6 సం॥ 1 సం॥ ( గ్రేస్ కాలం ) |
| 7. | వడ్డీరేటు (%) | : | 12 |
| 8. | బి.సి. ఆర్ @ 15% డిస్కంట్ ఫ్యాకర్ | : | 1.60 : 1 |
| 9. | యన్.పి.డబ్ల్యూ @15% డిస్కంట్ ఫ్యాకర్ | : | 1,42,653 |
| 10. | ఐ.ఆర్.ఆర్ (%) | : | 45% |

**మేకల పెంపకము ఆదాయ వ్యయాలు**

| వ.సం. | అంశాలు | నిర్దేశించిన సూత్రాలు | యూనిట్ల సంఖ్య | యూనిట్ ధర (రూ॥) | మొత్తము (రూ॥) |
|---|---|---|---|---|---|
| 1. | కొట్టం | 10 చ॥అ॥ మేక చొ॥<br>20 చ॥అ॥ మేక పోతు<br>4 చ॥అ॥ మేక పిల్ల<br>తాటి కప్పు | 50<br>2<br>68 | 35 | 28420 |
| 2. | పరికరాలు | | 52 | 10 | 520 |
| 3. | మేకల ఖరీదు | మేకలు<br>మేకపోతులు | 50<br>2 | 1600<br>2200 | 80000<br>4400 |
| 4. | బీమా | మేకలు<br>మేకపోతులు | 50<br>2 | 44 | 3200<br>176 |
| 5. | పశు వైద్య సహాయం | | 52 | 20 | 1040 |
| 6. | పశుగ్రాసాల సాగు | సీజన్‌కు రెండు ఎకరాలు చొ॥న 3 సీజన్‌లు | 2 | - | 9000 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 7. | అదనపు మేత | మేకలు - 6.75 కేజీలు/ నెలకు / 3 నెలలు | 50 | 5 | 5063 |
| | | మేకపోతు - 7.5 కేజీలు / నెలకు/ 3 నెలలకు | 2 | 1 | 225 |
| | | మేకపిల్లలు - 3.75 కేజీలు/నెలకు | 64 | 1 | 1200 |
| 8. | కూలీఖర్చులు | - | 1 | 1250 | 15000 |
| 9. | నీరు, విద్యుచ్ఛక్తి మరియు ఇతరములు | - | 52 | 10 | 520 |
| 10. | మొత్తము ఖర్చు | | | | 148764 |
| 11. | మార్జిన్ మనీ (15%) | | | | 22315 |
| 12. | బ్యాంకు ఋణం (85%) | | | | 126449 |

## మేకల పెంపకము - సాంకేతిక మరియు ఆర్థిక ప్రమాణాలు

| | |
|---|---|
| మేకపోతులు సంఖ్య | 2 |
| మేకల సంఖ్య | 50 |

**ఎ) ఉత్పాదక లక్షణాలు**

| | | |
|---|---|---|
| i) | పరిపక్వ వయస్సు ( నెలల్లో) | 10 - 12 |
| ii) | ఈతల మధ్య ఎడమ (నెలల్లో) | 8 |
| iii) | పిల్లలు పుట్టే శాతము | 85 |
| iv) | కవల పిల్లలు పుట్టే శాతము | 60 |
| v) | సంవత్సరంలో పిల్లల పుట్టుక | 1.5 |
| vi) | ఆడ : మగ నిష్పత్తి | 1:1 |
| vii) | పెద్ద మేకలలో మరో శాతము | 5 |
| | మేక పిల్లలలో మరో శాతము | 1.5 |
| viii) | మార్కెట్‌లో అమ్మకపు వయస్సు (నెలల్లో) | 8-9 |
| ix) | రెండవ సం॥నుండి మేకల ఏరివేయు శాతము | 20 |

**బి) వ్యయ నిబంధనలు**

| | | |
|---|---|---|
| i) | నివాస స్థలము – చ॥ అడుగులు / ప్రతి జీవమునకు | |
| | మేకలు | 20 |
| | మేక పోతులు | 10 |
| | మేక పిల్లలు | 4 |
| ii) | షెడ్డు నిర్మాణపు ఖర్చు ( రూ॥ / చ.అ॥ నకు ) | 35 |
| iii) | పరికరాల ఖరీదు ( రూ॥ / పెద్ద మేకకు ) | 10 |
| iv) | ఎ.) పశుగ్రాస సాగు ఖర్చు ( రూ॥ / ఎకరం / సీజన్) | 1500 |
| | బి) విస్తీర్ణం (ఎకరాలు) | 2 |
| v) | దాణా | |
| | – పెద్ద మేకలకి ( ఎదకు వచ్చే నెల ముందు మరియు పిల్లలు పుట్టిన తరువాత) | 6.75 కేజీలు / నెలకు |
| | – మేక పోతులు ( ప్రతి బ్రీడింగ్ సీజనులో రెండు నెలలు ) | 7.5 కేజీలు / నెలకు |
| | – మేక పిల్లలు ( 30 రోజులకు ) | 3.75 కేజీలు / పిల్లకు |
| vi) | దాణా ఖరీదు ( రూ॥ / కేజి) | 5 |
| vii) | కూలీల సంఖ్య | 1 |
| | కూలీ వేతనం ( నెలకు రూ॥ లలో) | 1250 |
| viii) | బీమా శాతము ( సంతానోత్పత్తికి ఉపయోగపడే జీవాల ఖరీదు ) | 4 |
| ix) | పశు వైద్య సహాయం (రూ॥ /పెద్ద మేక/ సం॥నకు) | 20 |
| x) | నీరు, విద్యుచ్ఛక్తి మరియు ఇతర వ్యయం (రూ॥ / మేకకి) | 10 |

**సి) ఆదాయ నిబంధనలు**

| | | |
|---|---|---|
| i) | మగ మేక పిల్లల ఖరీదు ( రూ॥ ఒక్కొంటికి) | 1000 |
| ii) | ఆడ మేక పిల్లల ఖరీదు ( రూ॥ ఒక్కొంటికి) | 900 |
| iii) | ఏరివేసిన మేకల ఖరీదు ( రూ॥ ఒక్కొంటికి) | 1200 |
| iv) | ఏరివేసిన మేకపోతు ఖరీదు ( రూ॥ ఒక్కొంటికి) | 1500 |
| v) | మగ/ఆడ మేక పిల్లల అమ్మకపు విలువ (రూ॥ ఒక్కొంటికి) | 600 |
| vi) | మేకలనుండి వచ్చే ఎరువు సొంత పొలములో వినియోగించినట్లుగా భావించి లెక్కలలోనికి తీసుకొనబడలేదు. | |
| vii) | దాణా సంచుల అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయం (రూ॥ప్రతి సంచికి) | 10 |

**డి) ఋణం తిరిగి చెల్లించు నిబంధనలు**

| | | |
|---|---|---|
| i) | ఋణం తిరిగి చెల్లించు కాలము ( సం॥ ) | 6 |
| ii) | అదనపు సమయం ( సం॥) | 1 |
| iii) | వడ్డీ రేటు (%) | 12 |

మేకల పెంపకములో ఆదాయ వ్యయములు– నగదు ప్రవాహం

| వరుస నెం. | అంశము | I) | II) | III) | IV) | V) | VI) |
|---|---|---|---|---|---|---|---|
| I) | ఖర్చులు | - | - | - | - | - | - |
| 1. | మూలధనము | 111340 | - | - | - | - | - |
| 2. | రికరింగ్ ఖర్చులు | | | | | | |
| ఎ) | పశుగ్రాసం సాగు ఖర్చు | 9,000 | 9,000 | 9,000 | 9,000 | 9,000 | 9,000 |
| బి) | దాణా ఖర్చు | | | | | | |
| | మేక పోతులు | 225 | 225 | 225 | 225 | 225 | 225 |
| | మేకలు | 5,063 | 5,063 | 5,063 | 5,063 | 5,063 | 5,063 |
| | పిల్లలు | 1,200 | 2,400 | 1,200 | 2,400 | 1,200 | 2,400 |
| సి) | మందులు, పశువైద్య సహాయం | 1,040 | 1,040 | 1,040 | 1,040 | 1,040 | 1,040 |
| డి) | బీమా | 3,376 | 3,376 | 3,376 | 3,376 | 3,376 | 3,376 |
| ఇ) | ఇతరములు (నీరు, విద్యుచ్ఛక్తి) | 520 | 520 | 520 | 520 | 520 | 520 |
| ఎఫ్) | కూలీల ఖర్చు | 15,000 | 15,000 | 15,000 | 15,000 | 15,000 | 15,000 |
| | మొత్తము | | | | | | |
| | రికరింగ్ ఖర్చు | 35,424 | 36,624 | 35,424 | 36,624 | 35,424 | 36,624 |
| | మొత్తము ఖర్చు | 1,46,764 | 36,624 | 35,424 | 36,624 | 35,424 | 35,546 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| II) | లాభాలు | | | | | | |
| ఎ) | మేకల అమ్మకం | | | | | | |
| | మేకపోతులు | 0 | 0 | 3,000 | 0 | 3,000 | 0 |
| | మేకలు | 0 | 12,000 | 12,000 | 12,000 | 12,000 | 12,000 |
| | మగ మేక పిల్లలు | 0 | 25,500 | 25,000 | 56,000 | 29,000 | 56,000 |
| | ఆడ మేక పిల్లలు | 0 | 39,900 | 17,000 | 45,000 | 17,000 | 45,000 |
| బి) | దాణా సంచుల అమ్మకం విలువ | 174 | 208 | 174 | 208 | 174 | 208 |
| | మొత్తము ఆదాయము | 174 | 1,07,108 | 61,174 | 1,13,208 | 58,174 | 1,13,208 |
| సి) | మిగులు జీవాల ఖరీదు | 0 | 0 | 0 | 0 | 0 | 1,04,100 |
| డి) | ఉపయోగపడని షెడ్డు, | | | | | | |
| | పరికరాలఖరీదు | 0 | 0 | 0 | 0 | 0 | 11,576 |
| | మొత్తము లాభం | 174 | 77,608 | 57,174 | 82,208 | 61,174 | 2,28,884 |
| | నికర లాభము | -1,46,590 | 42,062 | 21,750 | 46,662 | 25,750 | 1,93,338 |
| | ఎన్. పి. వి ఖర్చు | | | | | | |
| | (15% విలువ) | 2,31,093 | 0 | 0 | 0 | 0 | 0 |
| | ఎన్ .పి. వి లాభం (15%) | 2,72,797 | 0 | 0 | 0 | 0 | 0 |
| III) | ఎన్. పి. డబ్ల్యూ (15%) | 0 | 41,703 | 0 | 0 | 0 | 0 |
| IV) | బి. సి. ఆర్ (15% డిస్కౌంట్ఫ్యాక్టర్) | 0 | 1.18:1 | 0 | 0 | 0 | 0 |
| V) | ఐ. ఆర్. ఆర్. | | 25% | | | | |

* ఒక పంట కాలం పశుగ్రాస ఖర్చు, అదనపు దాణా, బీమా, పశువైద్య సహాయం, కూలీల వేతనం మరియు ఇతర ఖర్చులు మినహాయించబడినవి.

** మేకపోతు పిల్లల ఖరీదు రూ।। 1000/-లు గాను ఈ మేక పిల్లల ఖరీదు రూ।। 950/-లు గాను పరిగణించబడినది. మేకల పెంపకం ఆదాయ వ్యయాలు తిరిగి చెల్లించే కాలవ్యవధి

బ్యాంకు ఋణము    రూ॥ 1,26,449/-లు

వడ్డీరేటు (%)    12%

| సం॥ | ఆదాయము | వ్యయము | స్థూల మిగులు | వడ్డీ ఋణం | తిరిగి వడ్డీ | చెల్లింపు అసలు | నికర చెల్లించవలసిన | మిగులు |
|---|---|---|---|---|---|---|---|---|
| i) | 174 | 0 | 174 | 1,26,449 | 15,174 | 0 | 0 | 174 |
| ii) | 1,07,108 | 36,624 | 70,484 | 1,41,622 | 16,995 | 16,994 | 30,622 | 2,868 |
| iii) | 61,174 | 35,424 | 25,750 | 1,11,000 | 13,320 | 13,320 | 1,000 | 1,430 |
| iv) | 1,13,208 | 36,624 | 76,584 | 1,10,000 | 13,200 | 13,200 | 40,000 | 3,384 |
| v) | 78,174 | 35,424 | 42,750 | 70,000 | 8,400 | 8,400 | 20,000 | 4,350 |
| vi) | 3,54,286 | 36,624 | 3,17,664 | 50,000 | 6,000 | 6,000 | 50,000 | 2,61,664 |
| - | మూలధనము మినహాయించిన తరువాత వ్యయంను మొదటి సం॥లో పరిగణించబడినది. | | | | | | | |

**శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం**

డా॥ వై.ఎస్.ఆర్. భవన్, తిరుపతి - 517 502. చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్: (0877) 2248006, 2248068, 2248155, 2248621
ఫ్యాక్స్ :(0877) 2249222 వెబ్‌సైట్ : www.svvu.edu.in